Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 145 | Sunday : 18.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :145 | ఆదివారం : 18.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్: 9440815774



బిన్‌లాడెన్ హతం తరహాలో

## ఆపరేషన్ సిందూర్

- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు
- భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసింది
- ఉగ్రమూకలకు మాత్రమే నష్టం వాటిల్లింది
- 2011, మే 2న అమెరికా దళాలు ఇదేవిధంగా వ్యవహరించాయి
- "ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది

ఆగస్టు 15న మహిళలకు

# పండుగ



- ఆ రోజు నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి సారించాలి
- 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం
- సీఎం చంద్రబాబు వెల్లడి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కర్నూలు**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజక వర్గంలో శనివారం ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. అంతకుముందు కర్నూలు సి-క్యాంపులోని రైతు బజార్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం. రైతుబజార్లను 1999లో నేనే ఏర్పాటు - మిగతా3లో



జూన్ మొదటి వారంలో

## మంత్రివర్గ విస్తరణ

- మంత్రివర్గ విస్తరణపై మహేష్ గౌడ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను కొంతమంది కావాలనే వక్రీకరించారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈనెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అన్నారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో మంత్రులు అందరూ కలిసే ఉన్నారని కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో - మిగతా3లో



ఆమ్ ఆద్మీ పార్టీకి

## గట్టి దెబ్బ

- 13 మంది కౌన్సిలర్లు రాజీనామా..
- కొత్త పార్టీ ఏర్పాటు చేస్తామని ప్రకటన
- "ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ" పేరుతో కొత్త పార్టీ
- సీనియర్ కౌన్సిలర్ ముఖేష్ గోయెల్ ఈ పార్టీకి సారథ్యం వహించే అవకాశం

## పార్టీ కార్యక్రమాలు జూన్ నుంచి విస్తృతం



- పార్టీ నేతలకు విజయ్ కీలక ఆదేశాలు
- ఈ నెలాఖరులోపు పార్టీ పరంగా కమిటీలు, పదవుల భర్తీ ప్రక్రియలన్నీ పూర్తి
- ఎన్నికలకు మరికొన్ని నెలలు ఉన్న దృష్ట్యా, ఇక ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణ

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో ట్యాంక్ బండ్ రోడ్డులో శనివారం(మే 17వతేదీ) సాయంత్రం సమయంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజకీయ, సినీ ప్రముఖులతో పాటు యువత, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హోరెత్తాయి. దీనిలో భాగంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. 'వీరోచిత పోరాటం చేసిన సైనికులందరికీ జై జైలు కొట్టాలి. ఒకప్పుడు ప్రపంచానికి విశ్వ గురువు, ఆర్థిక శక్తి భారతదేశం. గొప్ప శక్తి ఉన్నప్పటికీ ఏ దేశం పై యుద్ధానికి కాలు - మిగతా3లో

ఆ అరెస్ట్‌ల వెనుక

## కుట్ర కోణం



- కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదు
- వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతాం
- కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, గుంటూరు**

కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదని.. వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతామని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తుంది. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప - మిగతా3లో





వీసా గడువు మించిందా..

## బహిష్కరణ వేటు తప్పదు

- ఈ అంశంలో ఉల్లంఘనకు పాల్పడితే కలిగే తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడి
- బహిష్కరణ ముప్పు తప్పదు
- అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాలి
- భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ

## బీఆర్ఎస్‌లో చీలిక!

- తెలంగాణ షర్మిళ కవిత..
- బీఆర్ఎస్‌లో నాలుగు స్తంభాలాట నడుస్తోంది
- పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోతే బీఆర్ఎస్ ఎల్పీ చీలిపోతుంది
- ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు షర్మిల తరహాలోనే ఇక్కడ కేటీఆర్‌కు కవిత తయారయ్యారు
- హరీశ్ రావు, కవితకు సహకరించేందుకు రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు
- సొంత ఎజెండా పెట్టుకుని పని చేయకూడదని కేటీఆర్ చెప్పడం ఇందుకు నిదర్శనం
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

బీఆర్ఎస్‌లో నాలుగు స్తంభాలాట నడుస్తోందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోతే బీఆర్ఎస్ ఎల్పీ చీలిపోతుందని తెలిపారు. మాజీ మంత్రి హరీశ్ రావు సహకారంతో బీఆర్ఎస్‌లో చీలిక రానుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు షర్మిల తరహాలోనే ఇక్కడ కేటీఆర్‌కు కవిత తయారయ్యారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సొంత ఎజెండా పెట్టుకుని పని చేయకూడదని కేటీఆర్ చెప్పడం ఇందుకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం, స్పీకర్ సాయం కూడా ఇందుకు అవసరమని మహేశ్వర్ రెడ్డి అన్నారు. హరీశ్ రావు, కవితకు - మిగతా3లో

### 25న ముఖ్యమంత్రి కుప్పం పర్యటన

# భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే17:**

కుప్పం నియోజకవర్గలో ఈ నెల 25వ తేదీన తన సొంత ఇంటిగృహప్రవేశ కార్య క్రమంలో పాల్గొనడానికి కుప్పానికి విచ్చే యనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భముగా ముఖ్యమంత్రి నివాసం, హెలిప్యాడ్‌లు, రోడ్డు మార్గం మరి యు పరిసర ప్రాంతాలను జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపిఎస్, పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ప్రజాసమూహం ఎక్కువగా కేంద్రీకృతం అయ్యే ప్రాంతాలు, రూట్ మ్యాప్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ ఏర్పాట్లు, ఫైర్ సేఫ్టీ, ఎంబులెన్స్‌లు తదితర సౌకర్యాలను ఎస్పీ సమీక్షించారు.పర్యట నకు భద్రత కల్పించాల్సిన అధికారులు, పోలీసు బలగాలకు అవసరమైన దిశాని ర్దేశం అందజేశారు.స్థానిక పోలీస్ అధికా రులు,ఇంటెలిజెన్స్ విభాగం, స్పెషల్ బ్రాంచ్ బలగాలతో కలిసి సమన్వయంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్య మంత్రి పర్యటన సజావుగా, నిరుపదంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్య క్రమంలో 9వ బెటాలియన్ కమాండెంట్ అరుణ్ బోస్, కుప్పం డి.ఎస్పీ పార్థసారధి, రూరల్ సీ.ఐ.మల్లేష్ యాదవ్, ఆర్.ఐ సుధాకర్, రాళ్లబుదుగూరు ఎస్. ఐ. నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మరాజుల స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 17**

కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని యామనూరులో వెలసిన శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు రథోత్సవం వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ యామనూరు గ్రామాన్ని సందర్శించి, రథోత్సవానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ రథయాత్ర మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, పోలీసుల మోహరింపు, సీసీ కెమెరా పర్యవేక్షణ వంటి అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని, మహిళల భద్రతకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న ఎస్పీని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతించి, పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం డి.ఎస్పీ పార్థసారథి, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో జాగ్రత్తలు పాటించండి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 17:**

వేసవిలో తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిదంబరం సూచించారు. స్వర్ణాంధ్ర 2047 కార్యక్ర మంలో భాగంగా ప్రతినెలా శనివారం నిర్వహించే కార్యక్రమాలను కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో నిర్వహించారు. ఈ నెల కార్యక్రమానికి సంబంధించి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి పిఈఎస్ వైద్య కళాశాల వైద్యులతో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. చెట్లను విరివిగా పెంచడం వల్ల వేసవి తాపం నుండి తప్పించుకోవచ్చని అన్నారు. రోజుకు కనీసం 4 నుండి 5 లీటర్ల నీరు త్రాగడం వల్ల వడదెబ్బ బారినపడకుండా ఉండవ చ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి. నారాయణమూర్తి, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. ప్రదీప్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యే ఉత్తమం

## హాకింగ్ స్కూల్ చైర్మెన్ హాఫీజ్



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 17:**

ఇటీవల విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో స్థానిక హాకింగ్స్ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసిన విషయం తెలిసిందే! ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ హఫీజ్ మాట్లాడుతూ సీబీఎస్ఈ అఫియేషన్ పొందిన తర్వాత మొదటిసారిగా విద్యార్థులు బోర్డు పరీక్షలురాశారని మొదటిప్రయత్నం లోనే విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని హర్షంవ్యక్తం చేశారు. విద్యార్థులు ఒత్తిడి లేని అభ్యసనాన్ని అలవర్చు కోవాలని, మార్కులు, ర్యాంకులతో ముఖ్యం కావని తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని, ఒత్తిడి లేని జీవితాన్ని ఆస్వాదించాలని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే తమ పాఠశాలలో నాణ్య మైన విద్యతో పాటు ఎన్నో సహపాఠ్య కార్యక్రమాలు పాఠశాల విద్యలో భాగం చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు సరైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, సరైనప్రణాళికతో ముందుకెళ్లాలని విద్యార్థులకు హితవు పలికారు. మంచి ఫలితాలు సాధించడం పట్ల విద్యార్థులను మరియు ఉపాధ్యా యులను ప్రిన్సిపాల్ షబ్బీర్ అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలను అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగేలా సన్మాన సభ ఏర్పాటు చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పట్టణంలో తిరంగా విజయోత్సవ ర్యాలీ

### శ్రీకాళహస్తిలో భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి నేత కోలా ఆనంద్

### శ్రీకాళహస్తిలో త్రివర్ణ పతాకం రెపరెపలు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 17:**

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కదంతొక్కిన ప్రజానీకం కార్యక్రమం.ఆపరేషన్ సింధూర్ లో పాల్గొ ని పాకిస్తాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన వీర జవాన్లకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ శ్రద్ధాంజలి ఘటించారు.మన జాతీయ పతాకానికి గౌరవం,ఆపరేషన్ సింధూరం విజయవంతం, మన వీర జవాన్లకు సంఘీభావం, దేశ రక్షణలో ప్రజల భాగస్వామ్యం చిహ్నంగా వాడవాడలా విజయోత్సవ తిరంగా ర్యాలీలను కోలాహలంగా నిర్వహించారు. అందులో భాగంగానే బెరివారి మండపం కూడలి నుండి నాలుగు మాడా వీధుల గుండా త్రివిధ దళాల సైనికుల పరాక్రమాన్ని కీర్తిస్తూ భారీగా సాగిన తిరంగా విజయోత్సవ ర్యాలీ. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన భారతీయుడు అని చెప్పుకోవడానికి గర్విస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, బీజేపీ నేత కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు సైనికుల నైపుణ్యాన్ని, దేశ సేవకుడిగా అహర్నిశలు కృషిచేసిన నరేంద్రమోదీ సేవలను కొనియాడారు. కూటమి నాయకులు ర్యాలీలో దారి పొడవునా వందేమాతరం, భారత్ మాతాకీ జై అని నినదిస్తూ జాతీయ జెండాలను చేతపట్టి ముందుకు సాగిన తిరంగార్యాలీ చూపరులకు కోలాహలంగా హోరెత్తించారు. తిరంగా ర్యాలీలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలాఆనంద్, సామంచి శ్రీనివాసులు, డాలర్ దివాకర్ రెడ్డి, చంద్రప్ప పాల్గొని దేశానికి శ్రేయస్సుకరంగా రక్షణ కవచంగా నిలిచిన సైనికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలు భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం, జనసేనాపార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ఆర్సెస్, విశ్వహిందూ పరిషత్తు, తెలుగు యువత, జనసైనికులు, పట్టణ ప్రముఖులు, వాణిజ్య వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# లింగ నిర్ధారణ పరీక్షల పై కలెక్టర్ సీరియస్

### ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారు?
### లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సమాచారం మీకు ఎందుకు తెలియడం లేదు?
### శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా తెలుస్తోంది...
### క్షేత్రస్థాయిలో ఆశా, ఏఎన్ఎం అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీల ఆరోగ్య స్థితిగతుల పై పూర్తి అవగాహన ఎందుకు ఉండడం లేదు..
### ఐసిడిఎస్, హెల్త్ శాఖలు కలసి సమావేశాలు నిర్వహించరా?
### జిల్లాలో స్త్రీ - పురుషుల నిష్పత్తి తగ్గుతోంది..
### రాష్ట్ర సరిహద్దులుగా ఉన్న మండలాలలో అనధికారికంగా జరిగే కార్యకలాపాల పై సమాచారం ఎందుకు లేదు?
### ఆడపిల్లలను కాపాడుకోవడం మనందరి బాధ్యత
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 17:**

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సమాచారం మీకు ఎందుకు తెలియడం లేదని, శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా తెలుస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేశారు.శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు పిసిపి ఎన్‌డిటి యాక్ట్ 1994 డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వయిజరీ కమిటీ సమా వేశం జిల్లా కలెక్టర్, ఛైర్మన్ అధ్యక్షతన నిర్వహించగా గౌ. మొదటి అదనపు జిల్లా జడ్జ్ ఎస్.రమేష్, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దుగా ఉండడంతో పిసిపిఎన్‌డిటి యాక్ట్ నియమ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కేంద్రంలో చాలా కాలంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎందుకు తెలుసుకోలేక పోయారని, క్షేత్ర స్థాయిలో గల ఆశా, ఏఎన్ఎంలు స్థానికంగా ఉన్నప్పటికీ మొదటి, రెండు సంతానాలలో ఆడపిల్లలు ఉండి మూడవసారి ఆ మహిళ గర్భం దాల్చిన విషయాన్ని ఎందుకు తెలుసు కోలేకపోతున్నారని, ఆ సమాచారం ఎందుకురావడం లేదన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు కలసి సిడిపిఓలు, మెడికల్ ఆఫీసర్లతో కలసి గత 10 సం.లలో ఎప్పుడైనా సమన్వయ సమావేశాలు నిర్వహించారా, అంగన్వాడీ కార్యకర్త లు గర్భిణీలకు అందించే పోషకాహారం వారు స్వయంగా వచ్చి తీసుకుని వెళ్లకపోవడం ద్వారా కూడా వారి ఆరోగ్య పరిస్థితి తెలుస్తుందని, ఈ విషయంలో రెండు శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా తెలుస్తున్నదన్నారు. ఈ విషయం లో జిల్లా స్థాయి అధికారులు ఇద్దరు వ్యక్తిగతంగా ఆశా, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడడం ద్వారా క్షేత్ర స్థాయి పరిస్థితులు కొంత వరకు అర్థం అవుతాయని ఈ దిశగా పనిచేయాల న్నారు. అక్రమ అబార్షన్ల ద్వారా ఆడపిల్లలు చనిపోతే, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆడ పిల్లల నిష్పత్తి మరింత తగ్గుతుందన్నారు. చిత్తూరు జిల్లాకు సంబం ధించి 2024 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మంది పురుషులకు 947 మంది స్త్రీలు ఉన్నారని, ఈ నిష్పత్తి ఇతర జిల్లాలతో పోలిస్తే చాలా తక్కువగా ఉందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో పని చేసే అధికారులు, సిబ్బంది భాద్యతా యుతంగా పని చేయడం ద్వారా మాత్రమే లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణను అరికట్టవచ్చునన్నారు.జిల్లాలో ప్రధానంగా ఇతర రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న నగరి, పలమనేరు, పుంగనూరు, వి.కోట మండలాలలో ప్రైవేట్ ఆసుపత్రులలో అనుమతి లేకుండా జరుగుతున్న అబార్షన్ల శాతం మిగిలిన మండలాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నదన్నారు. డివిజన్ల వారీగా ఆర్ఎంపి డాక్టర్లతో సమావేశాలు నిర్వహించాలని డిఎంఅండ్‌హెచ్ఓను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారు లు పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని ఆదేశించా రు. మెడికల్ షాపులో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదనే విషయాన్ని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని డ్రగ్స్ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించారు. స్కానింగ్ మెషిన్‌లను అనధి కారికంగా అమ్ముతున్న వారి పై నిఘా ఉంచాలని మహిళా పోలీస్ సిఐ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ అంశానికి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డా. సుధారాణి, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, డిఐఓ హనుమంత రావు,జిల్లా ప్రధాన వైద్య శాఖ సూపరింటెండెంట్ డా. ఉషశ్రీ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కీర్తన, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ మహేశ్వర్, ఎస్ఐ నాగసౌజన్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణం.. వైసీపీ బేతాళ ప్రశ్నలు

**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 17:**

కుప్పంనియోజకవర్గం శాంతిపురం మండలం మాజీ ఎమ్మెల్సీ గౌని వారిశ్రీనివాసులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత నెల రోజుల నుండి చూస్తుంటే.. మద్యం కుంభ కోణంలో విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, గోవిందప్ప, ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిల పాత్ర గురించి స్పష్టమైన ఆధారాలతో సహా వార్తలొస్తున్నాయి. వీరంతా ఎవరు? ఏ పార్టీకి చెందిన వారు?2019కి ముందు వీరికి మద్యం వ్యాపారంతో వీరికి ఏమైనా సంబంధం ఉందా? 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అకస్మాత్తుగా వీరంతా ఎందుకు మద్యంవ్యాపారంలోకివచ్చారు? రాష్ట్రంలోని10 మద్యం డిపోలనుతాకట్టు పెట్టి రూ.13 వేల కోట్ల అప్పులు తెచ్చిన విషయం వాస్తవమా కాదా?%రూ=జు%ని తాకట్టు పెట్టి రూ.23 వేల కోట్ల అప్పులు తీసుకురావడం వాస్తవం కాదా?మద్యం భవిష్యత్ అమ్మకాలను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి మద్య నిషేధం చేస్తామ నడం ప్రజల్నిమభ్యబెట్టడం కాదా? SNJ, Adan, Leela, NV, B9, Sona, Moonak%వీరంతా 2019కి ముందు ఏపీలో ఉన్నారా? ఉన్నపళంగా ఏపీలో డిస్టిలరీలను లీజులు తీసుకోవడానికి కారణమేంటి? ప్రభుత్వ మద్యం షాపుల ను అధిక అద్దెలకు వారి అనుయాయుల కే కట్టబెట్టడం వాస్తవంకాదా?ఐదేళ్లలో రూ.99,413.50 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగితే అందులో రూ.615 కోట్లు మాత్రమే డిజిటల్ పేమెంట్స్ (0.62 శాతం) మిగిలిన పేమెంట్లు మొత్తం క్యాష్ అండ్ క్యారీ విధానంలోనే జరగడంలో ఆంతర్యమేంట 1. అమ్మకాలు తగ్గాయా? రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తగ్గించామని చెబుతున్నారు.. కానీ.. జే బ్రాండ్లను తాగలేక పొరుగు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి.గత ఐదేళ్లలో ఏకంగా 24 లక్షల లీటర్ల అక్రమ మద్యాం ఏపీలోకి వచ్చింది. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చి అమ్మకాలు తగ్గించామని చెప్పుకుంటున్నారు. WISE NON-DUTY PAID LIQUOR CASES DETECTED SI.YEAR & DATE,No,1,2,1 2019No of Cases No of Accused Qty of IMFL Seized (In Ltrs) 3,4,51480,1533,20872,2 2020 6535,9152,110983,3,2021,7323, 9177,2013805,4,2022,5,2023, 4449,5120,72638,6604,7491, 103394,6 2024 (Up to 03-06-24) 5146,5664,94463,TOTAL31537, %38137,241615,2. ప్రభుత్వ షాపులు. ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో అధిక అద్దెలకు షాపులు తీసుకుని, మీ అనుయాయులకు సుమారు రూ.671 కోట్లు దోచిపెట్టారు. ప్రభుత్వ షాపుల పేరుతో సొంత బ్రాండ్లు మాత్రమే అమ్మి ప్రజల ప్రాణాలు తీశారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా షాపులు కేటాయించాం. దరఖాస్తుల ద్వారా సుమారు రూ.1800 కోట్ల ఆదాయం వచ్చింది.కల్లు గీత కార్మికు లకు 340 షాపులు కేటాయించి ఆర్థికాభివృద్ధికి అండగా నిలిచాం.3. షాపుల సమయం. షాపుల నిర్వహణ సమయం తగ్గించామని చెబుతున్నారు. మొత్తంగా 1,16,460 కేసులు బెల్టు షాపులపై నమోద య్యాయి. బెల్టు షాపులు పూర్తిగా నిర్మూలించామని చెబుతున్నారు. ఈ కేసులు ఎలా నమోదయ్యాయి. వీటికి ఏం సమాధానం చెబుతారు? కూటమి అధికారంలోకి వచ్చాక జిల్లాస్థాయిలో కలెక్టర్, ఎస్పీ, డీఎంహెచ్, ఎన్జీవోలతో కమిటీ ఏర్పాటు చేసి బెల్టు షాపుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నాం. 6.కొన్ని బ్రాండ్ల ధరలు పెంపు ఎవరికోసం? బేసిక్ ప్రెస్లో మార్పులు చేర్పులు చేయాలంటే తప్పని సరిగా టెండర్ కమిటీ ఏర్పాటుచేయాలి. 2019-24 మధ్య టెండర్ కమిటీ ఏర్పాటు చేయకుండా.. వందలాది బ్రాండ్లు రాష్ట్రంలో అందుబాటులో ఉండగా కేవలం 43 బ్రాండ్లకు మాత్రమే 8% నుండి 132 % బేసిక్ ధర పెంచి వారి నుండి ఆయాచిత లబ్ది పొందారు. వారికి మాత్రమే ఎందుకు పెంచారో సీఐడీ, నిగ్గు తేలుస్తాయి. 7.పాలసీలపై విమర్శలు సిగ్గుచేటు.2015-17లో నిపుణుల కమిటీతో జరిపిన చర్చల్లో ప్రివిలేజ్ ఫీజు తొలగించేలా ఏకాభిప్రాయం తీసుకోవడం జరిగింది. మీలా ఏ ఒక్కరికో లబ్ది చేకూర్చే ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదని తెలుసుకోవాలి. షాపులు దక్కించుకున్న ప్రతి ఒక్కరికీ లబ్ది జరిగిందే తప్ప మీలా ఏ ఒక్కరికో లబ్ది చేకూరలేదని తెలుసు కోవాలి. విధాన పరమైన నిర్ణయానికి, దురుద్దేశపూర్వకంగా తీసుకునే నిర్ణయాలకు మధ్య వ్యత్యాసాన్ని జగన్‌రెడ్డి ముఠా గుర్తించాలి. 8.ఆటోమేటెడ్ ఆర్డర్ తీసేసి మేన్యువల్ ఎవరికోసం?2018-19 మధ్య అమల్లో ఉన్న ఆటోమేటెడ్ ఆర్డర్ ఫర్ సప్లై విధా నం ద్వారా డిస్టిలరీలకు మద్యం సరఫరా ఆర్డర్లు ఇచ్చే వ్యవస్థ ను తొలగించి మేన్యువల్ ఆర్డర్ ఫర్ సప్లై తీసుకొచ్చింది. మీరు కాదా? ఇది ఎవరికి మేలు చేయడం కోసం తీసుకొచ్చా రు. **9. బెదిరించి డిస్టిలరీలు హస్తగతం :** కొత్తగా ఒక్క డిస్టిలరీకి కూడా అనుమతులివ్వ లేదని చెబుతున్నారుకానీ.. పాత డిస్టిలరీల యాజమాన్యాలను బెదిరించి లాక్కున్నారని విజయ సాయిరెడ్డి చెప్పారు.2019-24 మధ్య 38 కొత్త బ్రాం డ్లు అమల్లోకి తీసుకొచ్చారు. (28 ఐఎంఎఫ్ఎల్, 10 బీర్) మాజీ ఎమ్మెల్సీ గౌరిని వారి శ్రీనివాసులు తెలియజేశారు.



# ఆగస్టు 15న మహిళలకు పండుగ

-మొదటిపేజీ తరువాయి

చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశాం. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు. వనియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగింది. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తాం. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తాం.



**నెల రోజుల పాటు యోగా డే..**

ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలి. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలి. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించా. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలి.


**వ్యర్థాలతో ఎరువుల తయారీ..**

రైతు బజారులో ఏర్పాటు చేసిన కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీని సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. పాణ్యంలో స్వర్ణాంధ్ర%- %స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభలో పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను సన్మానించిన సీఎం చంద్రబాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్‌ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభితో పాటు కర్నూలు జిల్లాకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చీలిక!

-మొదటిపేజీ తరువాయి

సహకరించేందుకు రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని ఆరోపించారు.తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు మధ్య విభేదాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. రజతోత్సవ సభలో కేటీఆర్‌దే పెత్తనమని.. కవిత, హరీశ్ రావుకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదని అన్నారు. హరీశ్, కవిత డమ్మీగా మిగిలారని చెప్పారు. పలు కారణాలతో కేసీఆర్ క్రియాశీలకంగా ఉండటం లేదని తెలిపారు. సభలో కూడా అంత యాక్టివ్‌గా లేరని అన్నారు.తన తరువాత బీఆర్ఎస్ చీఫ్ కేటీఆర్ అని పరోక్షంగా ఇండికేషన్ ఇచ్చారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. డీఫాల్ట్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారని, కేసీఆర్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని వ్యాఖ్యానించారు. సభలో తండ్రీకొడుకులు కీలకంగా వ్యవహరించారని, కవిత, హరీశ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు.కవిత ఒంటరి అయ్యారని, ఆదిపత్య పోరు తారస్థాయికి చేరిందని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. మహిళా సమానత, సామాజిక తెలంగాణ సాధన అంశంలో బీఆర్ఎస్ విఫలమైందని కవిత అన్న వ్యాఖ్యలు వ్యూహాత్మకమేనని అన్నారు. పదవులు, ఆస్తులు అన్ని కేటీఆర్‌కేనా అంటే లేఖాస్త్రంలో కవిత తిరుగుబాటు చేశారని తెలిపారు.కవిత కేసీఆర్ పదేళ్ల పాలనపై విమర్శలు చేస్తున్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ కు రాసిన లేఖ త్వరలోనే బయటపెట్టే అవకాశం ఉందని అన్నారు. కేటీఆర్‌కే అన్ని ఇస్తుండటంతో కవిత తిరుగుబాటు జెండా ఎగురవేశారని చెప్పారు. తనను రాజకీయంగా అణిచి వేసేందుకు కేటీఆర్ కుట్ర చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారని తెలిపారు.మేడే రోజున తండ్రి పాలనా వైఫల్యాలు ఎండగట్టారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. తనను రెచ్చగొడితే మరింత రెచ్చిపోతానని చెప్పడం ఆమెలోని ఆవేదన బయటపడిందని అన్నారు. బీఆర్ఎస్‌లో ఒకే పవర్ సెంటర్ ఉండాలని కేటీఆర్ అభిమతమని అన్నారు. బీఆర్ఎస్ పై విమర్శలు చేసిన వెంటనే హరీశ్ రావు మీడియా సమావేశం పెట్టడం వెనక కేసీఆర్ హస్తం ఉందని చెప్పారు.పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ అయితే ఎల్పీ నేత




అవకాశం తనకు ఇవ్వాలని హరీశ్ రావు కండీషన్ పెట్టారని మహేశ్వర్ రెడ్డి అన్నారు. పదిమందిని తీసుకుని వేస్తే ఎల్పీ నేత అవకాశం ఇస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆరోపించారు. అందుకే హరీశ్ రావు దగ్గరికి కేటీఆర్ వచ్చి చర్చించారని అన్నారు. ఎల్పీతో పాటు అధ్యక్షుడిగా కూడా తానే ఉంటానని కేటీఆర్ చెప్పారని తెలిపారు. హరీశ్ రావు ఆలోచనలు మారిపోయాయని అన్నారు.ముందు వెళ్లిన పది మందికి తోడు మరో పదిమందిని తీసుకుని వస్తే ఎల్పీ నేత చేస్తానని హరీశ్‌కి రేవంత్ రెడ్డి చెప్పారని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఇదే జరిగితే కొంప మునుగుతుందని కేటీఆర్ భయపడ్డారని అన్నారు. హరీశ్ వెంట 13 మంది, కవితతో నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్‌ను వీడిన పది మందిని కలుపుకుంటే మొత్తం 27 మంది అవుతారని, ఎల్పీ నేతను చేయడానికి సహకరిస్తానని హరీశ్‌తో సీఎం అన్నారని ఆరోపించారు

బీఆర్ఎస్‌ను చీల్చడం రేవంత్ రెడ్డితో కాలేదని.. అందుకే హరీష్‌ను అడ్డం పెట్టుకొని తన పంతం నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఫారిన్ టూర్‌లోకి వెళ్లగానే బీఆర్ఎస్‌లో చీలిక రాబోతోందంటూ సంచలన కామెంట్స్ చేవారు. ఈ నెలాఖరులోగా లేదా మొదటి వారంలో చీలిక వస్తుందన్నారు. చీలిక కోసం తెరవెనుక జరగాల్సిన తంతు రేవంత్ రెడ్డి సహకారంతో హరీష్ రావు, కవితలు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌లో ఉంటే తమకు ఎదిగే అవకాశం ఉండదని హరీష్, కవితలు ఈ వ్యూహానికి తెరతీశారంటూ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

# ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

-మొదటిపేజీ తరువాయి



ఏమీ లేదన్నారు. "రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి వైఎస్ జగన్‌ను అక్రమ కేసులతో జైలులో పెట్టి, ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైఎస్సార్‌సీపీ నేతలను, గత ప్రభుత్వ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారు. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుంది. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీ యాలు చేస్తున్నాడు. ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# 15 నూతన బస్సులు ప్రారంబం



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 17:**

కుప్పం ఆర్టీసీ డిపోకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 15 నూతన బస్సులను శనివారం కుప్పండిపో ఆవరణలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డుసభ్యులు వైద్యం శాంతారామ్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం డిపోను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన డిపోగా మల్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్టు తెలిపారు. దాదాపు 70 కోట్ల రూపాయలతో కుప్పం బస్‌స్టేషన్‌ను ఆధునికరించినట్లు తెలిపారు. మున్ముందు డీజిల్ బస్సుల ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కుప్పం అభి వృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారామ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్ర నేత గోపీనాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యంద్ర శేఖర్, ఆర్టీసీ డిఎం గోపినాథ్, టిడిపి నాయకులు కదిరిప్ప,జనసేన నేత నరేష్ పాల్గొన్నారు.

## 2017 నాటి కేసు.. మంత్రి శ్రీధర్ బాబుపై కేసు కొట్టివేత

-మొదటిపేజీ తరువాయి

2017లో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూసేకరణపై ప్రజా విచారణ జరుగుతున్న సమయంలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన తాము నిలిచామని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. "రైతుల హక్కులను కాపాడాలని, వారికి న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే, అప్పటి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు బనాయించింది" అని ఆయన వివరించారు. దాదాపు ఎనిమిదేళ్లపాటు ఈ కేసు విచారణ కొనసాగిందని, తాజాగా నాంపల్లి కోర్టు ఈ కేసును కొట్టివేయడం సంతోషకరమని శ్రీధర్‌బాబు తెలిపారు. "ఇది ప్రజా విజయం, రైతుల విజయం. పేద రైతుల ఆవేదనను న్యాయస్థానం ఆలకించింది. నాడు అధికారం చేతిలో ఉందని మాపై అక్రమంగా కేసులు పెట్టారు, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారు" అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ఉందని, తాము చట్టాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మాకు అధికారం ఉందని ఎక్కడా దాన్ని దుర్వినియోగం చేయడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత కూడా సరిగా లేదు. దానిపై విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వారు ఎవరైనా సరే, చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందే" అని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

## మహిళలే దేశానికి ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

కల్పించి మహిళలకు సోనియాగాంధీ నజరానా అందించారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించాం. విద్యార్థుల యునిఫాం కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా కల్పించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్ ను కేటాయించాం ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలి. మీకు ప్రోత్సాహం అందిస్త దేశంలో 16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. మా ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని' రేవంత్ రెడ్డి అన్నారు.

## జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ

-మొదటిపేజీ తరువాయి

కేసు పెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తామని చెప్పారు. ఈనెల 26, 27 తేదీల్లో టీపీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో సీఎం మార్పు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ఆరోపించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణం, మహిళలకు కాంగ్రెస్‌లో ఉన్న ప్రాధాన్యం మరే పార్టీలో లేదని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న సరస్వతి పుష్కరాలు.. హాజరైన మంత్రి తుమ్మల

**భూపాలపల్లి:** కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

పుష్కరాలకు వెళ్లే భక్తులకు టోల్ ట్యాక్స్ రద్దు

కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ

-మొదటిపేజీ తరువాయి

తీయలేదు. మన దేశాన్ని కాపాడకోవడానికి ఎదురు దాడికి దిగాం. ప్రధాని నరేంద్ర మోదీ విలక్షణమైనటువంటి వ్యూహంతో వ్యవహరించారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఇండియా ఉంది. దేశ ఐకమత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. టెర్రరిజాన్ని అణిచివేయాల్సిన అవసరం ఉంది. కశ్మీర్ సమస్య కాదు...కశ్మీర్ ఇండియాలో పార్ట్. పీవోకేపై మాత్రమే ఇప్పుడు చర్చ. మధ్యవర్తిత్వం వర్తించడానికి అమెరికా జోక్యం అవసరం లేదు. మన సమస్యను మనం పరిష్కరించుకోగలం' అని ఆయన స్పష్టం చేశారు.

## శీనయ్య మృతి వైసిపికి తీరని లోటు

**మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి..**



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 17:**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శినయ్య మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు.ఎస్ఆర్ పురం మండలం కటికపల్లి పంచాయతీ సర్పంచ్ మార్కొండయ్య తండ్రి శినయ్యగత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్సపొందుతూశనివారంమృతి చెందారు. ఈ సంఘటన తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కటికపల్లి గ్రామంలో శినయ్య మృతదేహా నికి నివాళులర్పించారు.అలాగే సర్పంచ్ మార్కొండయ్యా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఓదార్చారు. ఈ కార్య క్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు గురవారెడ్డి కొత్తపల్లి వైసిపి పార్టీ యువనాయకుడు శ్యామ్ బొమ్మయపల్లి సర్పంచ్ గోవిందయ్య రిటైర్డ్ ఉపాధ్యాయుడు స్వామి మనీ కోటిరెడ్డి బాబు యుగంధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వెనక్కి తగ్గిన అమెరికా - చైనా

వేలంపాట తరహాలో అమెరికా, చైనాలు ఒకరిపై ఒకరు సుంకాలు పెంచుకుంటూ పోయిన వైనంతో బెంబేలెత్తిన ప్రపంచ మార్కెట్లూ, ఆర్థిక వ్యవస్థలూ నేల చూపులు చూస్తున్న వేళ జెనీవా నుంచి సోమవారం ఒక చల్లని కబురు వినబడింది. ఆర్థికంగా ప్రపంచంలోనే ఒకటి, రెండు స్థానాల్లో ఉన్న ఇరు దేశాలూ ప్రస్తుతానికి వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నాయన్నదే దాని సారాంశం. ఇది బుధవారం నుంచి అమల్లోకొచ్చి తొంభై రోజులపాటు... అంటే మూణ్ణెల్లపాటు అమల్లో వుంటుందనీ, రెండు దేశాల ప్రతినిధులతో ఏర్పడిన సలహా యంత్రాంగం ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందనీ ఉమ్మడి ప్రకటన వివరిస్తోంది. ఈ సలహా యంత్రాంగంలో చైనా తరఫున ఆ దేశ ఉపప్రధాని హెూ లిఫాంగ్ , అమెరికా తరఫున ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్, వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీయర్‌లుంటారు. మూర?త్వంలో ఎవరికెవరూ తీసిపోని ఈ రెండు పక్షాలూ చివరికేం చేస్తాయన్నది ఇంకా చూడాల్సేవున్నా ఇప్పటికైతే ఒక ముప్పు తాత్కాలికంగానైనా ఉపశమించిందని సంతోషించక తప్పదు. మొన్న జనవరిలో అమెరికాలో అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ ప్రపంచాన్ని హడలెత్తిస్తూ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న వరస నిర్ణయాల్లో ఈ సుంకాల పెంపు వ్యవహారం అతి పెద్దది. గత నెల 2 నుంచి అమల్లోకొచ్చిన ఈ పెంపు చైనా మినహా వేరే దేశాలపై తాత్కాలికంగా ఆపేస్తున్నట్టు ట్రంప్ ఆ వెంటనే ప్రకటించారు. కానీ కోడెల పోట్లాటల మధ్య లేగల కాళ్లు విరిగినట్టు అమెరికా%–%చైనా సుంకాల యుద్ధంతో ప్రపంచమంతటికీ సమస్యలు తలెత్తాయి. తాజా ఒప్పందం పర్యవసానంగా అమెరికా విధించిన 145 శాతం సుంకాలు కాస్తా 30 శాతానికి తగ్గుతాయి. అలాగే అమెరికా దిగుమతులపై చైనా విధించిన 125 శాతం సుంకాలు 10 శాతానికి దిగొస్తాయి. ఈ వారం ఆఖరులోగా తాను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చిస్తానని ట్రంప్ చెప్పటం కూడా సంతోషించదగ్గది. చైనాతో సుంకాల విషయమై చర్చలు సాగుతున్నాయని ఆ మధ్య ట్రంప్ పదే పదే ప్రకటించగా చైనా ఖండించింది. చివరకు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో చర్చలు సాకారమయ్యాయి. చైనాను దెబ్బతీసే ఉద్దేశం తమకు మొదణ్ణించీ లేదని ట్రంప్ ప్రకటించారు. ఇది స్వాగతించ దగ్గదే అయినా బడాయి మాటనే చెప్పాలి. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయటం సంగతలా వుంచి అమెరికాలోని తయారీరంగ పరిశ్రమలు ముడిసరుకులు దొరక్క ఇబ్బందులుపడుతూ దివాలా దశకు చేరాయి. ఉద్యోగాలకు కోతబెట్టాయి. వినియోగదారులు సైతం ఉత్పత్తులు అందుబాటులో లేకపోవటంతో పాటు, లభ్యమైన సరుకు ధర ఆకాశాన్నంటడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఉద్యోగాలు కోల్పోయి సతమతమవుతుంటే సరుకును రెట్టింపు, అంతకన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి రావటం వారిని కుంగదీసింది. చైనాలోనూ పరిస్థితి ఏమంత సజావుగా లేదు. అనేక కంపెనీలు మూతబడ్డాయి. కొన్ని సంస్థలు ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతులపై దృష్టి సారించాయి. ట్రంప్ అధికారంలోకొస్తూనే దేశంలో యువత ప్రాణాలు తీస్తున్న మత్తు పదార్థం ఫెంటానిల్ విచ్చలవిడిగా దొరకటంలో చైనా పాత్రవుందని ఆరోపిస్తూ ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై 20 శాతం అదనంగా సుంకాలు పెంచారు. గత నెల 2 నుంచి దానికి మరో 34 శాతం జోడించారు. ఇలా తమ నుంచి వెళ్లిన సరుకులపై 54 శాతం సుంకాలు విధించటాన్ని జీర్ణించుకోలేని చైనా దానికి ప్రతీ కారంగా అమెరికా దిగుమతులపై 34 శాతం మేర అదనపు సుంకాలు విధించింది. ఇక అక్కడి నుంచి ఇద్దరిమధ్యా 'చంపుడు పందెం' మొదలైంది. నిజానికి ట్రంప్‌కు ముందు ఫెంటానిల్‌తో చైనాకు లంకె పెట్టినవారెవరూ లేరు. అధ్యక్ష ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలను ఆశించి ఆయన దాన్ని ఎక్కువచేసి చూపారు. మొత్తానికి అమెరికా 145 శాతం, చైనా 125 శాతం సుంకాల దగ్గర ఆగాయి. ఇప్పుడు కుదిరిన ఒప్పందం పర్యవసానంగా గంపగుత్తగా అన్ని రకాల సరుకులపైనా సుంకాలు తగ్గిపోవు. చైనా సరుకులపై అమెరికా విధించిన 30 శాతం సుంకాలు కొనసాగుతాయి. అలాగే విద్యుత్ వాహనాలు, ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ఇంతకన్నా ఎక్కువగానే సుంకాలున్నాయి. అవన్నీ గత కొన్ని సంవత్సరాల్లో విధించినవి కనుక ఈ ఒప్పందం వాటి జోలికిపోదు. అవతలిపక్షం నుంచి ఎలాంటి రాయితీలూ పొందకుండా, తమకనుకూలమైన ముగింపు వైపుగా చర్యలేమీ కనబడకుండా ఒప్పందానికి రావటం బలహీనతను సూచిస్తుంది తప్ప బలాన్ని కాదు. ప్రస్తుత ఒప్పందం వ్యూహాత్మకమైనదని చెప్పుకున్నా, మున్ముందు దేశానికేదో ఒరుగుతుందని అంటున్నా... అధిక సుంకాల మోత నుంచి వెనక్కి తగ్గమని ట్రంప్‌పై దేశంలో అన్నివైపుల నుంచీ ఒత్తిళ్లు వచ్చాయన్నది వాస్తవం. నిరుటి గణాంకాలు గమనిస్తే రెండు దేశాలూ వాణిజ్య పరంగా పరస్పరం ఆధారపడినవేనని తెలుస్తుంది. చైనా ఎగుమతుల్లో అమెరికా వాటా 12.9 శాతం. అలాగే అమెరికా మొత్తం ఎగుమతుల్లో చైనా వాటా 14.8 శాతం. కెనడా, మెక్సికోల తర్వాత స్థానం చైనాదే. అధిక సుంకాల యుద్ధం చివరకు ప్రపంచ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తుందని, ఉత్పత్తుల కొరతను సృష్టించి ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని... ఇదంతా చిట్టచివరకు అమెరికాను మాంద్యం ఊబిలోకి నెడుతుందని నిపుణులు మొదణ్ణించీ హెచ్చరిస్తూనే ఉన్నారు. సర్వజ్ఞుణ్ణని భావించేవారికి చెప్పటానికి ప్రయత్నించటం వృథా ప్రయాస. ఏదైనా అనుభవంలోకొస్తే తప్ప తత్వం బోధపడదు. మొత్తానికి ఈ చర్చల వల్ల ఇప్పటికైతే అర్థవంతమైన పరిష్కారం లభించలేదు. మున్ముందు ఏమవుతుందన్నది రెండు దేశాల విజ్ఞతకూ పరీక్ష.

### ప్రసన్న శ్రీ గంగమాంబ జాతంలో
## చిన్నారులచే నృత్య ప్రదర్శన



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే17:** కుప్పంపట్టణంలో శ్రీప్రసన్న తిరుపతి గంగ మాంబ జాతరను పురస్కరించుకొని కుప్పం పట్టణంలోని బాలికలచే నృత్య ప్రదర్శన శుక్ర వారం ఆలయ కమిటీచే నిర్వహించారు. ఇందులో చిన్నారుల నృత్యప్రదర్శనలు వీక్షకు లను అలరించారు. అనంతరం నృత్యం చేసిన చిన్నారులకు జ్ఞాపకాలుగా బహుమతులను ఆలయ కమిటీ, కుప్పం పట్టణ సిఐ, తెలుగు దేశం నాయకులు సత్యేంద్ర, మంజునాథ్, భూపతి, తదితరులు అందజేసి చిన్నారులను అభినందించారు.

### స్మశాన వాటికలు ఏర్పాటు చేసి
## త్రాగునీటి వసతి కల్పించాలి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే17:** మండల వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికలు ఏర్పాటు చేసి ఆయా కాలనీలో నెలకొని ఉన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని పలువురు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హనుమంతు అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ మాని టరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో గల ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా స్మశానవాటికలు వాటికి దారులు అదేవిధంగా త్రాగునీటి సమస్యలపై అధికారులను పలువురు దళిత నాయకులు ఎస్టీ నాయకులు కోరారు గత సమావేశంలో సమస్యలను దాదాపుగా పరిష్కరించామని ప్రస్తు తం తెలిపిన సమస్యలపై ఆయా గ్రామాల్లో వెళ్లి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అధికారులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీల మాధవి వ్యవసాయ అధికారిని జ్యోతి ఎంఈఓ కేశవరెడ్డి ఎస్ఐ నాగేశ్వర రావు ఆయా శాఖలకు చెందిన అధికారులు మండలంలోని ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఫోక్స్ షోకేస్‌లో ముద్దాయికి రిమాండ్



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే17:** ఎస్సీ ఎస్టీఫోక్‌షో కేసులో ముద్దాయిని రిమాండ్‌కు తరలించినట్లు డి.ఎస్.పి ప్రభాకర్ తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని ఆమిల్గుంట పంచాయతీ నాగేంద్ర ఓ మైనర్ బాలికను మోసపూరిత మాటలు చెప్పి గర్భవతిని చేశాడని బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ ఫోక్సో కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేసి పుంగనూరు కోర్టులో హాజరుపరచగా న్యాయ మూర్తి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పి వివరించారు ఈ కేసులో పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ ఎస్సై నాగేశ్వరరావు డిఎస్పి ప్రభాకర్‌కు సహకరించారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి
## పేదలకు పెన్నిధి శాసనసభ్యులు
### నల్లారి. కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే17:** అన్నమయ్యజిల్లా పీలేరునియోజకవర్గ పరిధిలో అనారోగ్యం బారినపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రిసహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితకు టుంబసభ్యులకు తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి పీలేరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తన చేతులు మీదుగా అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక స్తోమత లేని బాధితులు అర్థించగా శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం మంజూరు కావడంతో ఆయన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఆరోగ్యందేశ మూలమని ఆపదల కుటుంబాలకు సహాయనిధి, సాయం ఆశాజ్యోతి కావాల రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ రాష్ట్ర ప్రజలమన్నన్నలు చూరగొన్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు మరోసారి బాధితులందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## వారపు సంత మోసాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు





**శాంతిపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 17:** కుప్పం నియోజకవర్గంలోని పలు దళిత సమ స్యల మీద విన్నపం సానుకూలంగా స్పందిం చిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీకు గత మూడు వారాల నుండి శాంతిపురం మండ లం కెనమాకులపల్లి గ్రామపంచాయతీ బడుగు మాకులపల్లి వారపు సంతలో గుత్తేదారులు చేస్తున్నమోసాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నటువంటి రైతులు సమస్యలను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీకి వివరించడం జరిగిం ది అలాగే వేలం పాట దగ్గర నుండి డబ్బులు చెల్లించిన విషయంతో పాటు, కరపత్రం కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తూ బెదిరిస్తున్న విషయాలు మీద స్థానిక పంచా యతీ కార్యదర్శి, ఎంపీడీవోగ వివరించిన కౌన్సిలింగ్ క్లాసు లు, వారి వద్ద నుండి లెటర్లు తీసుకుని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం అని చెప్పిన విషయాలు వారపు సందులో ఏర్పాటుచేసిన నోటీసు బోర్డులు ఆటోలో ప్రచారం అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తూ అయినా వారి ప్రవర్తన లో మార్పు రాకుండా పేద ప్రజలను దోచుకు తింటున్నారని చెప్పడమే కాకుండా నియోజకవర్గంలో ఉన్న దళితుల సమ స్యలు అమ్మవారి పేట ఎయిర్పోర్ట్ భూముల ఎమ్మెస్సార్ కాలనీ పేద ప్రజల ఇళ్ల స్థలాల ఆక్రమణ వ్యవహారం వంటి సమస్యలను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీకి వివరించ డంతో ఆయన అన్ని విషయాలకు సానుకూలంగా స్పందించి అన్ని సమస్యల మీద నివేదిక తెప్పించుకొని కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే రేపు జరగబోవు బడుగుమాకులపల్లి వారపు సంతలో సుమారు 5000 కరపత్రాలు పంచి పెట్టడానికి సిద్ధం చేసి రేపు రైతులందరికీ పంచి పెట్టడం జరుగుతుంది అందులో పంచాయతీ కార్యదర్శి ఈఓఆర్‌డిఓ, ఎంపీడీవో, డివిజనల్ పంచాయతీ అధికారి వారి ఫోన్ నెంబర్లు కూడా ముద్రించడం జరిగింది ఎవరైనా అధికంగా డబ్బులు డిమాండ్ చేస్తే అధికారులకు ఫోన్ చేయాలని ప్రజల విజ్ఞప్తి చేశారు.

### పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ
## సమస్యను పరిష్కరించండి



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 17:** ఎంఐజిలే అవుట్‌ను త్వరగాపూర్తి చేయాలి.వరదయ్యపాలెంలో బీసీ బాలికల హాస్టల్‌ను త్వరగా ప్రారంభించాలి, పేదల ఇళ్ల స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లను ఇప్పించండి. జేసీ శుభం బన్సల్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వినతి.వరదయ్య పాలెంలో ఇల్లు లేని పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా జాయింట్ కలెక్టర్ శు భం బన్సల్‌ను కోరారు. శనివారం ఎమ్మెల్యే తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదయ్యపాలెంలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి ల్యాండ్ అక్విజిషన్ ప్రక్రియ పూర్తయ్యిందని, వాటిని అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని జేసీని కోరారు. అలాగే వరదయ్యపాలెంకు బీసీ బాలికల హాస్టల్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందని, మంజూరైన హాస్టల్‌ను త్వరగా ప్రారంభించి విద్యార్థినులను ఆదుకోవాల ని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సత్యవేడు మండలం నెల్లూరులో తుడా నిధులతో ఎం.ఐ.జిలే అవు ట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. చివరగా సత్య వేడు నియోజకవర్గంలోని పేదల ఇంటి స్థలాలకు పోజిషన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఏడు మండ లాల తహశీల్దారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా, కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తప్పక ఆదేశాలు ఇప్పిస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తన విన తులకు జేసీ శుభంబన్సల్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

### భారత సైన్యానికి సంఘీభావంగా
## సత్యవేడులో తిరంగా ర్యాలీ!



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే17:** ఆపరేషన్ సిందూర్ విజయవంత మైన నేపథ్యంలో దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం తిరుపతి జిల్లా సత్యవేడు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి, కూటమి పార్టీ శ్రేణుల కలసి తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాలకు సంఘీభావంగా జాతీయ జెండాలు చేత పట్టుకుని భారీ ప్రదర్శన నిర్వహించారు., ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నియో జకవర్గ ఇన్చార్జి శ్రీపతి బాబు, పరిశీలకుడు చంద్రశేఖర్ నాయుడు హాజరయ్యారు ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ....దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరా డుతున్న వీర జవాన్లకు మద్దతుగా నిలిచే బాధ్యత మన అందరిపై ఉందన్నారు, అమరులైన వీర జవాన్ల కుటుంబానికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలా నికి చెందిన కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే17:** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండ లం పెరుమాళ్ళపల్లి పంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ సెక్రటరీ ఆర్డబ్ల్యూఏ ఈ సచివాలయం సిబ్బం ది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.